No. of Printed Pages : **7**

**5902**

Register Number | | | | | | |

# Language — Part I — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 90

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి నీలం లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్ర పటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

**భాగం - I / PART - I**

క్రింది ప్రశ్నలన్నింటికి సరియైన సమాధానములిమ్ము. **14x1=14**

Answer all the questions.

**1.** గంధం అప్పారావుగారు జన్మించిన సంవత్సరం :

(అ) 1920 (ఆ) 1926 (ఇ) 1927 (ఈ) 1928

**2.** నన్నయ బిరుదు :

(అ) సహజ పాండిత్య (ఆ) ఆదికవి

(ఇ) ప్రబంధ పరమేశ్వరుడు (ఈ) కవిబ్రహ్మ

**3.** 'అంబరీషోపాఖ్యానం' పాఠ్యభాగం భాగవతంలోని ఏ స్కంధం నుండి గ్రహించబడింది ?

(అ) ఏడవ స్కంధం (ఆ) ఆరవ స్కంధం

(ఇ) ఎనిమిదవ స్కంధం (ఈ) తొమ్మిదవ స్కంధం

[ Turn over

**4.** 1904 వ సంవత్సరం నాటికి మద్రాసు నగరం ఎన్ని భాగాలుగా విస్తరించింది ?

(అ) 150 భాగాలు (ఆ) 8 భాగాలు (ఇ) 20 భాగాలు (ఈ) 30 భాగాలు

**5.** 'వివేక వర్ధిని' పత్రిక ప్రారంభించిన సంవత్సరం :

(అ) 1876 (ఆ) 1875 (ఇ) 1890 (ఈ) 1874

**6.** జంబుకమనగా :

(అ) జింక (ఆ) నక్క (ఇ) పులి (ఈ) కాకి

**7.** బదరికాశ్రమంలో దుర్వాస మహర్షి చే శపించబడిన ప్రమథుడు :

(అ) సిరియాలుడు (ఆ) శివుడు (ఇ) విష్ణువు (ఈ) తుంబురుడు

**8.** తంజావూరు ఏ రాష్ట్రంలో ఉంది ?

(అ) కేరళ (ఆ) ఆంధ్రప్రదేశ్ (ఇ) తమిళనాడు (ఈ) కర్ణాటక

**9.** కవీంద్రుడు ఏ సంధి ?

(అ) ఇకార సంధి (ఆ) సవర్ణదీర్ఘ సంధి (ఇ) ఉకార సంధి (ఈ) గుణ సంధి

**10.** రవిచంద్రులు – ఏ సమాసము ?

(అ) ద్వంద్వ (ఆ) రూపక

(ఇ) షష్ఠీతత్పురుష సమాసం (ఈ) ద్విగు

**11.** భ, ర, న, భ, భ, ర, వ ఏ వృత్త గణాలు ?

(అ) ఉత్పలమాల (ఆ) చంపకమాల (ఇ) మత్తేభము (ఈ) శార్దూలము

**12.** మా పాఠశాల భవనములు ఆకాశము నంటుచున్నవి. ఏ అలంకారము ?

(అ) రూపక (ఆ) శ్లేష (ఇ) అతిశయోక్తి (ఈ) ఉపమా

**13.** సరైన దాన్ని గుర్తించండి.

(అ) కురుపాండవ విద్యాభ్యాసం - పరవస్తు చిన్నయ సూరి

(ఆ) అంబరీషోపాఖ్యానం - సదానంద శారద

(ఇ) మిత్రలాభం - బమ్మెర పోతనామాత్యుడు

(ఈ) కీర్తి వడ్డీ - నన్నయ

**14.** డా॥ చల్లా రాధాకృష్ణశర్మ జన్మించిన సంవత్సరము :

(అ) 1929 (ఆ) 1926 (ఇ) 1928 (ఈ) 1927

## భాగం - II / PART - II

### విభాగం - 1 / SECTION - 1

క్రింది వానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x2=6**

Answer **any three** from the following questions.

**15.** త్యాగయ్య, గురజాడలను గురించి ఆచార్య గంధం అప్పారావు ఏమని తెలిపారు ?

**16.** నన్నయను గూర్చి రాయండి.

**17.** అంబరీషుని భక్తితత్వాన్ని తెలపండి.

**18.** కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదుల గూర్చి కవి ఏమన్నాడు ?

### విభాగం - 2 / SECTION - 2

క్రింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x2=4**

Answer **any two** from the following questions.

**19.** కుక్కతోక వంకర అని వాడటానికి గల కారణం తెలపండి.

**20.** మనిషి మారిపోయాడు – ఎలా ? వివరించండి.

**21.** జింకను చూచి నక్క తనలో – ఏమనుకొనెను ?

## విభాగం - 3 / SECTION - 3

క్రింది వానిలో **ఏవేని ఏడింటికి** సరియైన జవాబులు రాయండి. **7x2=14**

Answer **any seven** from the following questions.

**22.** సంధి పేరు తెలపండి.

(అ) శరాసన (ఆ) పురుషోత్తముడు

**23.** సమాసము పేరు రాయండి.

(అ) సప్త ద్వీపం (ఆ) ప్రియశిష్యుడు

**24.** తెలుగులోకి అనువదించండి.

(అ) Newspaper (ఆ) Research

**25.** వాచకమును రాయండి.

(అ) మాధురి (ఆ) గోడ

**26.** పురుషాలు రాయండి.

(అ) ఆమె (ఆ) నేను

**27.** వచనాలు రాయండి.

(అ) పుస్తకం (ఆ) పాలు

**28.** విభక్తులు రాయండి.

(అ) ప్రథమా విభక్తి (ఆ) పంచమి విభక్తి

**29.** క్రమ పద్ధతిలో రాయండి.

(అ) మ్రోగదు కనకంబు కంచు మ్రోగునట్లు

(ఆ) ఇల్లు ఉన్నప్పుడే చక్కబెట్టుకో దీపం

**30.** అక్షర దోషాలను సవరించి రాయండి.

(అ) తెలుగు వలె మధురమైనది లెదు.

(ఆ) దుషుడికి దురంగా ఉండలి.

## భాగం - III / PART - III

### విభాగం - 1 / SECTION - 1

క్రింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**31.** ద్రోణుడు రాకుమారుల విలువిద్యా నైపుణ్యాన్ని ఎట్లు పరీక్షించెను ?

**32.** బమ్మెర పోతన గురించి రాయండి.

**33.** దుగ్గిరాల చెప్పిన సంగీత, సాహిత్యాలు ఎలాంటివి ?

**34.** హంస, కొంగలకు మధ్య జరిగిన సంభాషణను రాయండి.

### విభాగం - 2 / SECTION - 2

క్రింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**35.** జింక వలలో ఎలా చిక్కుకున్నది ?

**36.** పర్యావరణ పరిరక్షణలో మన బాధ్యత ఏంటి ?

**37.** 'బెల్లం కొట్టిన రాయి' అన్న జాతీయాన్ని ఎలాంటి వారిని ఉద్దేశించి వాడుతారు ?

**38.** మైలాపూర్ – గురించి తెలపండి.

### విభాగం - 3 / SECTION - 3

క్రింది వానిలో **ఏవేని మూడింటికి** సరియైన జవాబులిమ్ము. **3x4=12**

Answer **any three** from the following questions.

**39.** అతిశయోక్తి అలంకారం.

**40.** వాసవనందనుండు గుదువం గుడువం బటుమారుతాహతిం

గణవిభజన చేసి, ఛందస్సు లక్షణాలు తెల్పండి.

[ Turn over

**41.** ఆంగ్లీకరించండి.

(a) All that glitters is not gold
(b) Man proposes God disposes
(c) There is no smoke without fire
(d) Time and tide wait for no man

**42.** 'వార్తాపత్రికలు' – గురించి మీ మాటల్లో రాయండి.

**43.** క్రింది భాగమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

బదరికాశ్రమంలో దుర్వాస మహర్షి చేత శపించబడిన తుంబురుడనే ప్రమథుడు కంచిలో ఒక ప్రసిద్ధమైన వైశ్యవంశంలో చిరుతొండనంబి అనే పేరుతో జన్మించి, పరమశివభక్తుడైనాడు. శాపగ్రస్త ఆయిన అప్సరస కూడా కంచిలోనే కౌశిక గోత్రజులైన వైశ్యవంశంలో తిరువెంగనాంచిగా పుట్టె ఈ జన్మలో అతనికి భార్య అయింది. వారికి సిరియాలుడు అనే కుమారుడు పుట్టాడు. ఈ దంపతులు శుద్ధ వీరశైవాచార పరాయణులు. చిరుతొండనంబి జంగమయ్యలు వచ్చి ఏదడిగినా లేదనకుండా ఇవ్వాలని వ్రతం చేపట్టాడు.

ఒకనాడు ఒక జంగమయ్య చిరుతొండనంబి ఇంటికి వచ్చి శివుని అభిషేకానికి తూమెడు చెరుకు రసం ఇమ్మని అడిగాడు. దానికోసం నూరు చెరుకుగడలు మోపుగా కట్టాడు చిరుతొండనంబి. కాని ఆ మోపుని ఎత్తలేక పోయాడు. అప్పుడు శివుడు వచ్చి అతనికి సాయం చేశాడు. చిరుతొండనంబితో కలిసి చెరుకు రసం తీశాడు. చెరుకు రసం గానుగాడడం వలన శివుడికి చెమటపట్టింది. కాని కైలాసంలో నాట్యం చేస్తున్న అప్సరసల నాట్యం చూడడం వలన శివునికి చెమట పట్టిందని భావించి, కోపించిన పార్వతీదేవి తన చేతిలోని తామరపువ్వుతో ఒక దెబ్బ కొట్టింది.

(అ) బదరికాశ్రమంలో దుర్వాస మహర్షి చేత శపించబడినది ఎవరు ?
(ఆ) చిరుతొండనంబి ఎవరి భక్తుడు ?
(ఇ) శివుడికి ఎందుకు చెమటపట్టింది ?
(ఈ) పార్వతీదేవి తన చేతిలోని తామరపువ్వుతో ఎందుకు ఎవరిని కొట్టెను ?

## భాగం - IV / PART - IV

క్రింది ప్రశ్నలకు **రెండు** పుటలకు మించకుండా జవాబులిమ్ము. **3x6=18**
Answer the following questions **not** exceeding **two** pages.

**44.** (a) 'తెలుగు తల్లి' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**లేదా**

(b) 'కురుపాండవ విద్యాభ్యాసం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**45.** (a) 'ప్రకృతిని కాపాడుకుందాం' – 'భవిష్యత్తును రక్షించుకుందాం' పాఠ్యభాగ సారాంశమును రాయండి.

**లేదా**

(b) 'జాతీయాలు – ప్రయోగాలు' పాఠ్యభాగ సారాంశమును రాయండి.

**46.** (a) 'మనునీతి చోళుడు' పాఠ్యభాగ సారాంశమును రాయండి.

**లేదా**

(b) 'కీర్తి వడ్డీ' పాఠ్యభాగ సారాంశమును రాయండి.

**భాగం - V / PART - V**

**47.** (అ) క్రింది పద్యాన్ని పాదభంగము లేకుండా రాయండి. **4+2=6**

వాసవనందనుండు గుదువం _ _ _ _ _ _ _ _ _ _ _ భారము లేదని నిశ్చితాత్ముడై

(ఆ) క్రింది పద్యపాద ఖాళీలను పూరించండి.

'అస్త్రవిద్యలు గఱచి నా దైన యిష్ట

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

బాయ మొగమిడి కౌరవుల్ పలుకకుండి;

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

**- o O o -**